

# తుంగతుర్తిలో చెల్లని రూపాయివి..

ఇక్కడికొచ్చి నీతులు చెప్తే చూస్తూ ఊరుకోమంటూ ..

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై కాంగ్రెస్ నాయకుల ఫైర్

2

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 05 సెప్టెంబర్ 2026 పేజీలు:12

# హామీలతో గెలిచి..
# దివ్యాంగులపై నిర్లక్ష్యమా?



- రూ.6 వేల పింఛన్ ఇస్తామని మాట తప్పారు.. బ్యాక్‌లాగ్ పోస్టుల హామీని విస్మరించారు
- కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాం: మాజీ ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ హయాంలో దివ్యాంగులకు రూ.10,300 కోట్లు అందించాం: మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్‌కుమార్



**తుంగతుర్తి (తిరుమలగిరి), సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):**
ఎన్నికల వేళ హామీల వర్షం కురిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం... అధికారంలోకి వచ్చిన తర్వాత సబండ వర్గాలను మోసం చేస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా విఫలమైందని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ధ్వజమెత్తారు.దివ్యాంగులు, వృద్ధులు, మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో దివ్యాంగులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ హాజరై మాట్లాడారు.

మిగతా 2 లో



# నీళ్ల పేరుతో బిఆర్ఎస్
# నికృష్ట రాజకీయం చేస్తుంది...!

- ఉనికి కోసం కేటీఆర్ అబద్ధాలతో ప్రజలను రెచ్చగొడుతున్నాడు.
- జూబ్లీహిల్స్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లు నవీన్ కుమార్ యాదవ్, బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):**
నీళ్ల పేరుతో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నికృష్టపు రాజకీయాలు చేస్తుందని, ఉనికిని కాపాడుకోవడం కోసం అబద్ధాలతో బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొడుతున్నారని జూబ్లీహిల్స్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు వల్లాల నవీన్ కుమార్ యాదవ్, బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) లు ధ్వజమెత్తారు.

మిగతా 2 లో

# హామీలతో గెలిచి... దివ్యాంగులపై నిర్లక్ష్యమా?

మొదటిపేజీ తరువాయి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తామని, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పిందని ఆయన ఆరోపించారు. వృద్ధులకు, మహిళలకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేశామని కిశోర్ కుమార్ పేర్కొన్నారు. దివ్యాంగులకు రూ.10,300 కోట్ల మేర నిధులు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అట్టడుగు వర్గాలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకుందని తెలిపారు.ప్రతి మహిళకు రూ.2,500 మహాలక్ష్మి పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. వృద్ధులకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో సబ్బండ వర్గాలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కిశోర్ కుమార్ తెలిపారు. ప్రభుత్వంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. హామీలను అమలు చేసేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కేసీఆర్ హయాంలో తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వం తో తలెత్తుకుని పాలన సాగించారని అన్నారు. తెలంగాణ ప్రజలే తమకు బాసులని కేసీఆర్ ప్రకటించారని గుర్తుచేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.తెలంగాణకు రావాల్సిన కృష్ణా, గోదావరి జలాల విషయంలో ప్రభుత్వం సరైన వైఖరి అవలంబించడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోరాటానికి సిద్ధమవుతున్నారని తెలిపారు.హామీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని కిశోర్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, నేవూరి ధర్మేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో చెల్లని రూపాయివి.. ఇక్కడికొచ్చి నీతులు చెప్తే చూస్తూ ఊరుకోమంటూ

మొదటిపేజీ తరువాయి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):**

తుంగతుర్తిలో చెల్లని నోటుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సామాజికసేవకుడి గా మిర్యాలగూడ ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) పై అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ బెజ్జం సాయి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని అడ్డుపెట్టుకుని బ్లాక్‌మెయిళ్లు, ఇసుక దందాలు చేసిన చరిత్ర గాదరి కిషోర్‌దని ఆరోపించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ కాలిగోటికి కూడా గాదరి కిషోర్ సరిపోడని ఎద్దేవాచేశాడు.బిఆర్ఎస్ నేతల అబద్ధపు , బ్రోకర్ మాటలకు ప్రజలే కర్రు కాల్చివాత పెడతారన్నారు. ఇప్పటికే గత పదేళ్ల పాలన చూసి, వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి పక్కకు కూర్చోపెట్టినా ఇంకా సిగ్గు రాలేదన్నారు.రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై గౌరవంతోనే సంయమనం పాటిస్తున్నామని స్పష్టం చేశారు.రైతులకు సకాలంలో సాగర్ నీరు ఇచ్చి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. తమ ఉనికి చాటుకోవటం కోసం ఎడమ కాలుకు నీరు విడుదల చేసిన తర్వాత కూడా, నిరసన అంటూ ప్రజలను పక్కదారి పట్టించేందుకు డ్రామాలాడుతున్నారన్నారు. మిర్యాలగూడ ప్రజలు ఎంతో వివేకమంతులని, ఇలాంటి ప్రలోభాలకు లొంగేవారు కాదని, నిజా నిజాలుగమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కొర్ర నాగు నాయక్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్, రాంరెడ్డి, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల పేరుతో బిఆర్ఎస్ నికృష్ఠ రాజకీయం చేస్తుంది...!

మొదటిపేజీ తరువాయి



శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూడేళ్లలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి సంక్షేమం వైపు దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఓర్చుకోలేక, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర నాయకులు అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే కుటిలయత్నం చేస్తున్నారన్నారు.మిర్యాలగూడ రైతులకు వరి పంట పండించడం కేసీఆర్,జగదీశ్ రెడ్డి లే నేర్పించినట్లు కేటిఆర్ బడాయి కబుర్లు చెపుతున్నాడని ఎద్దేవా చేశారు.సిగ్గు లేకుండా బిఆర్ఎస్ వాళ్ళు ముఖ్యంగా కేటీఆర్ అబద్ధాలు చెప్తున్నాడన్నారు.నాగార్జున సాగర్ కట్టింది కాంగ్రెస్ పార్టీ అని మిర్యాలగూడ రైతులకు దశాబ్దాలు గా నీళ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని,ఈ ప్రాంతం రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణ గా మారింది కాంగ్రెస్ అమలు చేసిన సంక్షేమ పథకాల వల్లనే అని అన్నారు.నీళ్ల గురించి బీఆర్ ఎస్ అనే బచ్చా పార్టీ నుంచి నేర్చుకోవాల్సిన ఖర్మ కాంగ్రెస్ కు  పట్టలేదన్నారు.కేటీఆర్ తాతకు దగ్గులు నేర్పాలనిచూస్తున్నాడన్నారు.సాగర్ నుంచి నీళ్లు ఎలా ఇవ్వాలి, ఎప్పుడు ఇవ్వాలో తమకు తెలుసన్నారు.

## రైతు జీవితంతో మేము మీలా రాజకీయం చేయం అని అన్నారు.

ఎల్ నీ నో ప్రభావం తో ఈ సారి వర్షాలు పడలేదని,ఈ ఏడాది అ దేశమంతటా ఇదే ఉంటుందని కేంద్ర ప్రభుత్వం,వాతావరణ శాఖ చెపుతున్న విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో సాగు నీరు కంటే తాగు నీరు ముఖ్యం అని,అందుకే ఆరు తడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం చెబుతోందన్నారు. రైతులు కూడా వాతావరణ పరిస్థితుల కు అనుగుణంగా పంటలు వేస్తున్నారన్నారు. అన్ని సవ్యంగా సాగిపోతున్నప్పటికీ, తమ రాజకీయ స్వ ప్రయోజనాల కోసం

## బీఆర్ ఎస్ మాత్రం రైతులను రెచ్చగొడుతుందన్నారు.

రైతులు పంటలు వేసుకోవాలి..నీళ్లు లేక ఎండి పోయి ఆత్మహత్య లు చేసుకోవాలన్నదే బీఆర్ ఎస్ నీచ ఆలోచన అన్నారు.రైతుల శవాల పైన రాజకీయం చేసి ఓట్లు సంపాదించు కోవాలి ఈదే కేటీఆర్ ఆలోచన అన్నారు. బిఆర్ఎస్ నీచ రాజకీయాలను రైతులు నమ్మొద్దని కోరారు.తాము రుణమాఫీ చేశామని,రైతు భోరోసా ఇస్తున్నామని,మద్దతు ధరకు పంట కొన్నామని, వరికి బోనస్ ఇస్తున్నామని కేవలం రైతుల కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిన ప్రభుత్వం తమదే అని అన్నారు.ఏ మాత్రం అవకాశం ఉన్నా సాగర్ నుంచి నీళ్లు వచ్చేలా చూస్తామని,శ్రీశైలం మరింత నిండి సాగర్ కు వరద వస్తుందని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హజారుద్దీన్ దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు నాగు నాయక్, కాంగ్రెస్ నాయకుడు దేవిరెడ్డి నాగార్జున రెడ్డి, సర్పంచ్ బెజ్జం సాయి, మాజీ సర్పంచ్ బంటు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం అంటున్న కొందరు సర్పంచులు

## - ఇందులో కార్యదర్శుల పాత్ర లేకపోలేదు?

## - ప్రజలను పట్టి పీడీస్తారు?

## దళారులకు కొమ్ముకాస్తారు?




**చింతపల్లి సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలంలోని కొందరి సర్పచుల,పంచాయతీ కార్యదర్శుల వ్యవహారం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది.అయితే కార్యదర్శుల విధి నిర్వహణ మర్చి నాయకులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారానే విమర్శలు లేలపోలేదు .అనుమతులు ప్రజాలకేనా?ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పరిశ్రమకు అవసరం లేదా అంటూ ప్రజలు దుయ్యబట్టారు.గ్రామాల్లో ప్రజలు గూడు,గుడిసె కట్టాలన్న గ్రామపంచాయతీ అనుమతి తప్పని అంటూ వందల రూల్స్ చెప్పి నానా ఇబ్బందులు గురి చేసి పనులు అడ్డుకుంటారు. అలాంటి కార్యదర్శులు కొన్ని గ్రామాల్లో వందల ఎకరాల్లో ఇటుక బట్టీలు నిర్వహిస్తుంటే ఏమి తెలవనట్లు ఇప్పటివరకు మా దృష్టికి రాలేదంటూ సులువుగా తప్పించుకుంటున్నారు.పేద ప్రజలమీద ఉన్న శ్రద్ధ అనుమతి లేకుండా పరిశ్రమలు నిర్వహిస్తున్న దళారులమీద లేదా అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలు వల్లన పర్యావరణనికి,ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది.మైనింగ్,రెవెన్యూ,నీటిపారుదల శాఖ,పంచాయతీ రాజ్,అటవీ మరియు విద్యుత్ శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే వీటీని నిర్వహస్తున్నారు.నివవస ప్రాంతాలకు కనీసం 5 కిలోమీటర్ల దూరంలో ఉండాలనే నిబంధనలను భేకారత్ చేస్తూ జనవాసాల కొద్దీ దూరంలో నిర్వహిస్తున్న అధికారులకు మాత్రం మామూళ్లు ముడితే చాలు అన్నట్లుగా వ్యవరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది.గ్రామాల్లో ఇటుకబట్టిలు నిర్వహించాలంటే గ్రామపంచాయతీ,రెవెన్యూ, భూగర్భ శాఖల నుండి అనుతి తప్పని సరిగా పొందాలి.అనుమతి లేనటువంటి బట్టీలను అక్రమ ఇటుక బట్టిలుగా పరిగణిస్తారు.అక్రమ ఇటుక బట్టీలపై సర్పంచులు మౌనం పాటిస్తే,కార్యదర్శులు వినికిడి లేనట్లుగా వ్యవరిస్తున్నారు...

అక్రమ ఇటుకబట్టీలపై మరింత సమాచారం మరో కథనంలో

# బుల్లెట్ రైలు దీక్షకు క్రైస్తవ సంఘాల మద్దతు

## మొదట ప్రకటించిన అలైన్‌మెంట్ ప్రకారమే రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలి - బిషప్ దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా మీదుగా బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట పట్టణంలోని బతుకమ్మ చౌరస్తా వద్ద డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.శుక్రవారం ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బిషప్ దుర్గం ప్రభాకర్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 1853లో రైల్వే వ్యవస్థ ప్రారంభమైందని, స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో 42 రైల్వే సంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు. 1951లో వాటన్నింటినీ ఏకీకృతం చేసి భారతీయ రైల్వే వ్యవస్థగా అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఇప్పటికీ రైల్వే మార్గం లేకపోవడం దురదృష్టకరమని బిషప్ దుర్గం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు రైలు ప్రయాణం కోసం నల్గొండ, ఖమ్మం, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, జనగామ, వరంగల్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి రైల్వే మార్గం లేకపోవడం ప్రజాప్రతినిధుల వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.బుల్లెట్ రైలు కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు రోజురోజుకూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు పెరుగుతోందని తెలిపారు.రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు వెళ్లేలా తొలుత ప్రకటించిన అలైన్‌మెంట్‌ను మార్చి కొండమల్లేపల్లిహాలియాసాగర్ మార్గం వైపు మళ్లించడం అన్యాయమని అన్నారు. మొదట ప్రకటించిన



అలైన్‌మెంట్ ప్రకారమే హైదరాబాద్‌చౌటుప్పల్‌చిట్యాలనార్కట్‌పల్లినకిరేకల్‌సూర్యాపేటకోదాడ మీదుగా విజయవాడ, చెన్నై వైపు బుల్లెట్ రైలు నడపాలని డిమాండ్ చేశారు.సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ ఏర్పాటైతే ఈ ప్రాంతంలో విద్య, వైద్యం, వ్యాపార, వాణిజ్య రంగాలు గణనీయంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. జిల్లా ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ శ్యామ్ ప్రసాద్, ముల్లంగి జాకబ్ రాజు, జలగం జేమ్స్, చింత మనిషే, పి. మార్క్, కొండేటి లాజర్, ఎం. రూబెన్, పంది మార్క్, కొమ్ము హోసన్నా, మామిడి క్రిస్టోఫర్, పిట్టల సామేలు, రెంటాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు అందంగా చెప్పడం లో కేటీఆర్ దిట్ట...!

## - కళ్ళుండి చూడలేని కబోదులు బి ఆర్ ఎస్ నాయకులు

## - తాము నెరవేర్చిన హామీలలెక్కలు పక్కా

## - కేటీఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

## - ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమా..! అంటూ సవాల్






**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):**

అబద్ధాలు అందంగా చెప్పడంలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిట్ట అని, కళ్ళ ముందు నీళ్లు పారుతుంటే కళ్ళుండీ చూడలేని కబోదులు టిఆర్ఎస్ నాయకులని మండిపడ్డారు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ రైతు మహాధర్నాలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధంగా నిరాధారమైన అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను లెక్కలతో సహా అమలు చేశామని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని స్పష్టంచేశారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో 25,703 మంది రైతులకు రూ. 197 కోట్ల మేర రుణమాఫీ లబ్ధి జరిగిందన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ. 2,005 కోట్ల మేర రైతుల రుణాలు మాఫీ చేశామన్నారు.రుణమాఫీ పై సందేహాలుంటే మిర్యాలగూడ రాజీవ్ గాంధీ సెంటర్ లేదా నల్గొండ క్లాక్ టవర్ వద్ద చర్చకు సిద్ధమా అంటూ బి ఆర్ ఎస్ నాయకులకు సవాల్ విసిరారు.ఖరీఫ్,రబీ సీజన్ల ధాన్యానికి క్రమం తప్పకుండా బోనస్ ఇస్తున్నామన్నారు.ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా సకాలంలో వర్షాలు కురవకపోవడం వలన మెట్టసాగు చేయాలని రైతులకు సూచించామన్నారు. పైన కురిసిన వర్షాలతో జలాశయాలలో కొంతమేరకు చేరిన వరద నీటిని రైతుల సంక్షేమం కోసం పంటలు ఎండిపోకుండా ముందే కాలువలకు నీటిని విడుదల చేసి రైతులను కాపాడుతు న్నామన్నారు.నాగార్జునసాగర్ కాలువల ద్వారా 9,000 క్యూసెక్కుల నీటిని చివరి పైరు వరకు అందిస్తున్నాం అన్నారు.రూ. 1000 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు.నక్కలగండి, పాలమూరు-రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశామన్నారు.ఉచిత బస్సు ప్రయాణం,రూ. 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సేవలు సజావుగా అందుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, సబ్సిడీపై గ్యాస్, నూతన రేషన్ కార్డులు, దేశంలోనే ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలతో అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు.గతంలో నిలిచిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు విద్యుత్, నీటి వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. పదేళ్లపాటు సుభిక్షంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిని, అభివృద్ధిని కేవలం కాగితాలకే పరిమితం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, మూడేళ్లలోనే అన్ని హామీలను నెరవేర్చి అభివృద్ధి వైపు దూసుకుపోతున్న కాంగ్రెస్ పాలనను ఓర్చుకోలేక అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అనేక అవినీతి అక్రమ కేసుల్లో కూరుకుపోయిన బిఆర్ఎస్ మాజీలు తమ ఉనికిని చాటుకునేందుకు కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ప్రచారాలు చేస్తూ అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహించారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను విమర్శించే స్థాయి అవినీతి బిఆర్ఎస్ నాయకులకు లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, కొమ్ము దాసు,కొండ లక్ష్మణ్,మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో జన్మాష్టమి సంబరాలు

## - రాధాకృష్ణుల వేషధారణలో అలరించిన చిన్నారులు





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):**

పోచంపల్లి పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. బాలకృష్ణుడి బాల్యలీలలను ప్రదర్శిస్తూ నృత్యాలు, భక్తిగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కళావతి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి బోధనలు, సత్యం, ధర్మం, ప్రేమ, మంచితనం వంటి విలువలను విద్యార్థులు జీవితంలో పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేశారు. వేడుకలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి, ప్రధానోపాధ్యాయులు కళావతి, ఉపాధ్యాయ బృందం ఉమ, కుసుమాంజలి, స్పంధన, స్వప్న, శృతి, మేఘమాల, సంతోష, పావని అంజలి, ఐశ్వర్య, కీర్తన, సంధ్యారాణి, ఉమ్య. శిల్ప, దీపన, ఏ. లావ్య . కె. లావణ్య మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కన్న కొడుకును కోల్పోయిన స్నేహితుడికి.. కన్నీటి కష్టంలో తోడుగా నిలిచిన మిత్రులు

## - రూ.50 వేల ఆర్థిక సాయం అందించిన స్నేహితులు




**తుంగతుర్తి, సెప్టెంబర్ 4, (ప్రజా జ్యోతి):**

ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో తమను మంచిగా చూసుకుంటాడని ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు విధి తీరని విషాదాన్ని మిగిల్చింది. కన్న కొడుకు రోడ్డు ప్రమాదంలో అకాల మరణంతో కన్నీరు మున్నీరవుతున్న స్నేహితుడి కుటుంబానికి చిన్ననాడు తనతో కలిసి చదువుకున్న తోటి స్నేహితులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని దేవునిగుట్ట తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గుగులోతు తేజ స్వాతి కుమారుడు భరత్ మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. యువకుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోగ, గ్రామంలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. స్నేహితుడి కుటుంబం ఉన్నత విద్యను అభ్యసిస్తున్న కన్న కొడుకును కోల్పోయి పడుతున్న బాధను చూసి చలించిన తేజ స్నేహితులు భరత్ కుటుంబానికి అండగా నిలిచారు. తమ స్నేహ బంధానికి గుర్తుగా, కష్టకాలంలో స్నేహితుడికి తోడుగా నిలవాలనే ఉద్దేశంతో రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రుల బాధను ఏ సహాయంతోనూ తీర్చలేమని, అయితే ఈ కష్ట సమయంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడం తమ కనీస బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భరత్ అకాల మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. స్నేహితుడి కుటుంబం విషాదంలో ఉన్న సమయంలో తమ వంతు సాయం అందించిన చిన్ననాటి మిత్రులను గ్రామస్తులు అభినందించారు. సంతోషంలో కలిసి ఉండేవారు చాలామంది ఉంటారు.. కానీ కన్నీటి సమయంలో భుజం తట్టి నిలబడేవారే నిజమైన స్నేహితులని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన ఈ మిత్రుల సహృదయత పలువురికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తేజ స్నేహితులు పులు గుజ్జ యాకయ్య, చిర్ర దామోదర్, కటికిరెడ్డి సుధీర్, పసుపులేటి అంజయ్య, చేపూరి శ్రీను, తునికి కాసిం, దికొండ ఎల్లయ్య, గుండా శ్రీను, జక్కుల కొమరయ్య, మల్లయ్య, రమేష్, నాగయ్య, గౌడ్ చర్ల శ్రీను, తదితర స్నేహితులతో పాటు దేవునిగుట్ట తండా సర్పంచ్ స్వాతి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ (ఎస్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుఖప్రసవం

## - మగబిడ్డకు జన్మనిచ్చిన మహిళ
## - వైద్యాధికారి,సిబ్బందిపై ప్రశంసల వెల్లువ

**ఆత్మకూర్ (ఎస్),సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):**

ఆత్మకూర్ (ఎస్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సాధారణ ప్రసవాలకు వేదికగా నిలుస్తోంది. శుక్రవారం ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ఓ గర్భిణికి సురక్షితంగా సాధారణ ప్రసవం నిర్వహించగా,ఆమె ఆరోగ్యవంతమైన మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. గర్భిణులకు,వారి కుటుంబ సభ్యులకు సాధారణ ప్రసవాల ప్రాధాన్యత,ప్రయోజనాలపై వైద్యాధికారి డాక్టర్ రమ్యతో పాటు ఆరోగ్య కేంద్ర సిబ్బంది నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. అవసరమైన వైద్య సేవలను అందిస్తూ సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇస్తుండటంతో స్థానిక ప్రజల్లో ఆరోగ్య కేంద్రంపై నమ్మకం పెరుగుతోంది. ప్రసవ సమయంలో గర్భిణులకు ఆప్యాయంగా సేవలందిస్తూ, ఎప్పటికప్పుడు అవసరమైన వైద్య సహాయం అందిస్తున్న వైద్యాధికారి డాక్టర్ రమ్యతో పాటు ఆరోగ్య సిబ్బందిని స్థానిక ప్రజలు,రోగుల బంధువులు అభినందిస్తున్నారు. ఈ ప్రసవం విజయవంతంగా నిర్వహించడంలో వైద్యాధికారి డాక్టర్ రమ్య, నర్సింగ్ అధికారి మానస, బాహ్య రోగుల సహాయక నర్సు మహబూబా,ఆత్మకూర్ సహాయక నర్సు అన్నపూర్ణ, ఆశా కార్యకర్త మాధవి, సముదాయ ఆరోగ్య అధికారి యాదగిరి,ఆరోగ్య సహాయకుడు రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



# మండల క్రీడల్లో విద్యార్థుల సత్తా

## - వాలీబాల్,కబడ్డీ,ఖోఖోలో ప్రతిభ చాటిన పాఠశాలల జట్లు

**గరిడేపల్లి,సెప్టెంబరు 03(ప్రజా జ్యోతి):**

మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్(ఎస్ జీఎఫ్) పాఠశాలల క్రీడా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. వాలీబాల్,కబడ్డీ,ఖోఖో విభాగాల్లో నిర్వహించిన పోటీలు ఉత్కంఠభరితం గా సాగగా,పలు పాఠశాలల జట్లు ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. వాలీ బాల్ అండర్-14 బాలికల విభా గంలో కేజీబీవీ గరిడేపల్లి ప్రథమ, జడ్పీహెచ్ఎస్ పొనుగోడు ద్వితీయ స్థానాలు సాధించాయి. బాలుర విభాగంలో జడ్పీహెచ్ఎస్ పొనుగోడు ప్రథమ,జడ్పీ హెచ్ఎస్ గడ్డిపల్లి ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్-17 బాలికల విభాగంలో జడ్పీహెచ్ఎ స్ రాయినిగూడెం ప్రథమ,జడ్పీ హెచ్ఎస్ పొనుగోడు ద్వితీయ స్థానాలు సాధించగా,బాలుర విభాగంలో జడ్పీ హెచ్ఎస్ పొనుగోడు ప్రథమ,టీజీఎం ఎస్ గడ్డిపల్లి ద్వితీయ స్థానంలో నిలిచా యి. కబడ్డీ అండర్-17 బాలుర విభాగం లో జడ్పీహెచ్ఎ స్ పొనుగోడు ప్రథమ, జడ్పీహెచ్ఎస్ గడ్డిపల్లి ద్వితీయ స్థానాలు సాధించాయి. అండర్-14 విభాగంలో సెయింట్ జోసెఫ్ పొనుగోడు ప్రథమ,జడ్పీహెచ్ఎ స్ వెలిదండ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నా యి. ఖోఖో అండర్-17 బాలుర విభాగం లో జడ్పీహెచ్ఎస్ కల్మలచెరువు ప్రథమ, జడ్పీహెచ్ఎస్ వెలిదండ ద్వితీయ స్థానాలు సాధించాయి. అండర్-14 విభాగంలోనూ జడ్పీహెచ్ఎస్ కల్మల చెరువు ప్రథమ,జడ్పీహెచ్ఎస్ వెలిదండ ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను ఏఈఓ ఛత్రు నాయక్,ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు రాంప్రసాద్, హుస్సేన్,సైదిరెడ్డి, ప్రదీప్,బాబు, దనమ్మ,విజయల క్ష్మి,ప్రమీల,గురుస్వామి,సిఆర్పిలు రామకృష్ణ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ దగా పాలనకు 'వంటా వార్పు'తో సెగ

## - కొండమల్లేపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన
## - మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
## - దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్







**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల దగా పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 'వంటా వార్పు' కార్యక్రమం నిర్వహించారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని, మహిళలకు స్కూటీలు ఇస్తామని చెప్పి పట్టించుకోలేదని అన్నారు. అలాగే కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని ఆరోపించారు. మహిళలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనపై మహిళల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని రవీంద్రకుమార్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలే తగిన బుద్ధి చెబుతారని, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని మహిళలు ఓడించడం ఖాయమని రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి



**కేతపల్లి, సెప్టెంబర్ 4: ప్రజా జ్యోతి** కేతపల్లి మండలం కొర్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సూరారపు వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వెంకన్న మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు భయ్యా అంజయ్య యాదవ్, ఇప్పలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ బుర్రయ్య, భద్రయ్య, అంజిబాబు, ప్రశాంత్, లింగరాజు, బబ్లు, ఆవుదొడ్డి లింగయ్య, ఎడ్ల శీను, మహేష్, ప్రవీణ్, సూరారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చెందాలి

## - విపంచి ఫౌండేషన్ చైర్మన్ ఎనుముల శ్రీనివాస్
## - బాలాజీ నగర్ తండా గ్రంథాలయానికి 500 బుక్స్ అందజేత



**దామరచర్ల , సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):** గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని విపంచి ఫౌండేషన్ చైర్మన్ ఎనుముల శ్రీనివాస్ అన్నారు. దామరచర్ల మండలం లోని బాలాజీ నగర్ తండ గ్రామ పంచాయతీకి చౌటుప్పల్ కు చెందిన విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన బాలాజీ నగర్ తండ సర్పంచ్ వాంకుడోతు రాధరమణ కు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని, యువత పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, విజ్ఞానం పెంపొందించు కోవచ్చని పేర్కొ న్నారు. గ్రామానికి పుస్తకాలను అందించిన విపంచి ఫౌండేషన్ చైర్మన్ కి గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భూక్యా సైదా, భూక్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమంటూ...

## వంటా వార్పుతో బీఆర్ఎస్ నిరసన







**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం మిర్యాలగూడ లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి హాజరై ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి,ఇచ్చిన హామీలు నెరవేర్చాలి, ప్రజలకు న్యాయం చేయాలంటూ నినాదాలతో సాగర్ రోడ్డు లోహోరెత్తించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వంపై ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి,ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.యూసుఫ్, పెండ్యాల పద్మావతి, కుర్ర చైతన్య, షహనాజ్ బేగం, ధూళిపాల కళావతి, కోదాటి రమ, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, గడ్డం దీపిక, గుడిసె జానకమ్మ, లావూరి అరుణ, సందేశ్ రజిని, జనపాల సునీత, పద్మశెట్టి లక్ష్మి, తీరంశెట్టి సీత, రేబిల్లి శ్రీజ, నూనె మమత, బంటు కాత్యాయని, నక్క సంధ్య, బల్లెం దేవకమ్మ, కమటాల స్వరూప,ఎండి.ఇలియాస్ ఖాన్,నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు...

## - బాలకృష్ణుడిగా 11 నెలల పసికందు చక్రి.!



**హాలియా,సెప్టెంబర్4(ప్రజా జ్యోతి)**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలు, పండగ శోభ ఉట్టిపడేలా పసికందులను రాధ - కృష్ణ వేషధారణలు కన్నులపండువగా నిలిచాయి.ద్వాపరయుగంలో అల్లరి కృష్ణుడిని కంటికి రెప్పలా చూసుకుంటూ మురిసిపోయిన యశోదమ్మను తలపిస్తూ, ఈనాటి తల్లి జ్యోస్న తన 11 నెలల ముద్దుల బాబు ఆవుల చక్రి యాదవ్ ను నవనీత చోరుడిలా ముస్తాబు చేశారు.నెమలి పింఛం,చేతిలో మురళి, మెడలో పూలదండలు, చిరునవ్వుల దివ్యరూపంతో మెరిసిపోతున్న ఈ చిన్ని కృష్ణయ్య వేషధారణ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.ఆనాడు యశోదాదేవి తన బాలకృష్ణుడిని ఎలాగైతే ప్రేమగా అలంకరించి మురిసిపోయిందో,నేడు జ్యోస్న కూడా తన తనయుడు చక్రి యాదవ్ ను అదే రీతిలో తీర్చిదిద్ది కృష్ణాష్టమి సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు.ఈ పసికందు చిరునవ్వులు, ముద్దులొలికే అల్లరి పండుగ శోభను మరింత ద్విగుణీకృతం చేశాయి.

# బైరోజు గోవర్ధన్ చారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ నేతకాని కృష్ణయ్య



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన బై రోజు గోవర్ధన్ చారి అనారోగ్య కారణం సమస్యల వల్ల మృతి చెందగా వారి పార్థివదేహానికి చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట దేవస్థానం చైర్మన్ వారాల రమేష్, రేగటి నవీన్ రెడ్డి, వార్డు సభ్యులు దాసోజు బిందుకోటి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ మహిళా సదస్సు

- కాంగ్రెస్ హామీలు అమలు చేయడంలో విఫలమైంది: చిరుమర్తి లింగయ్య
- ఆరు గ్యారంటీలు.. 420 హామీలు ఎక్కడ? : చిరుమర్తి లింగయ్య






**నకిరేకల్, సెప్టెంబర్ 4: ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నకిరేకల్ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సుమారు 15 వేల మంది మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, విద్యార్థులకు స్కూటీలు, కంప్యూటర్లు, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలోనూ అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. నకిరేకల్‌లో రూ.36 కోట్లతో 100 పడకల ఆస్పత్రికి కేటీఆర్ శంకుస్థాపన చేశారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన అభివృద్ధి పెద్దగా లేదని విమర్శించారు. 'అభివృద్ధి అంటే చిరుమర్తి లింగయ్య' అనే విధంగా నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల వేతనం రూ.18 వేలకు పెంచాలి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు ఆశా కార్యకర్తల ఫిక్స్డ్ వేతనాన్ని వెంటనే రూ.18 వేలకు పెంచాలని బీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుకతో కలిసి అదనపు కలెక్టర్‌కు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) కార్యాలయంలో వినతిపత్రాలు సమర్పించారు. ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎన్సీ టార్గెట్లను ఎత్తివేయాలని, ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సెంటర్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ పైప్‌లైన్ ఎన్సీఓ, అభా తదితర అదనపు పనులను ఆశా కార్యకర్తలతో చేయించడం నిలిపివేయాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశా కార్యకర్తలకు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్తకు దైద రవీందర్ నివాళి

**కేతపల్లి, సెప్టెంబర్ 4: ప్రజా జ్యోతి**

నకిరేకల్ నియోజకవర్గం కేతపల్లి మండలం కొర్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సూరారపు వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ కొర్లపాడు గ్రామానికి చేరుకుని వెంకన్న మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తనవంతు ఆర్థిక సహాయంగా రూ.10 వేల నగదును అందజేశారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు భయ్యా అంజయ్య యాదవ్, ఇప్పలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు యాదవ్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ బుర్రయ్య, భద్రయ్య, అంజిబాబు, ప్రశాంత్, లింగరాజు, బబ్లు, ఆవుదొడ్డి లింగయ్య, ఎడ్ల శీను, మహేష్, ప్రవీణ్, సూరారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





# పండుగలు సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకలు

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్
- యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు
- యాదవ సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు పండుగలు ప్రత్యేకగా నిలుస్తాయని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ కుమార్ యాదవ్ అన్నారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ యాదవ సంఘం భవనం నందు శ్రీకృష్ణ జన్మాష్టమి పంచమా వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపండుగలు సాంప్రదాయానికి ప్రతీక అని శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ఘనత భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన





బాధ్యత నేటి తరం మీద ఉన్నదన్నారు. ఉట్లు కొట్టే కార్యక్రమం లో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు, జ్ఞానానికి ప్రతీక లన్నారు. దిగంతాల చీకటి నుండి యుగాంతల వెలుగులోకి తీసుకురావడమే ఉట్లు కొట్టే సాంప్రదాయమని అన్నారు.మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ యాదవులు శ్రీకృష్ణుని యొక్క వారసులుగా ధర్మ పరిరక్షణకు దుష్ట శిక్షణకు కట్టుబడి ఉంటారని అన్నారు. 10 లక్షల వితరణ ప్రకటించిన ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ :- జన్మాష్టమి వేడుకల సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ యాదవ సంఘం భవనం, హాస్టల్ నిర్మాణాలకు 10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. దీనితోపాటు యాదవులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో నిర్వాహకులు గుడిపాటి కోటయ్య యాదవ్, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, పగిడి రామలింగయ్య, కట్టబోయిన రామలింగయ్య, యాదవ్,కౌన్సిలర్లు మలగం రమేష్, గంగుల బిక్షం,పుట్టపాక శ్రీనివాస్,పొదిల నిక్షిత్, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్నిబోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్య యాదవ్, గాలం వెంకన్న చిమట మదార్,పొదిల వెంకన్న, వార్త లక్ష్మణ్,నడ్డి శివకృష్ణ,డాక్టర్ రమాదేవి వెంకట్, మహేష్ యాదవ్, జడ రాములు, చిర్రమల్లయ్య డొంకల వెంకటేశ్వర్లు, గుడిపాటి లలిత, తదితరులుపాల్గొన్నారు.

# గుడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్తులు, మహిళలు

**గుడిపల్లి, సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి) :** నూతన మండల కేంద్రమైన గుడిపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మంగళవారం గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీకృష్ణుని ఆలయంలో స్వామివారికి విశేష అలంకరణలు చేసి, ప్రత్యేక పూజలు మరియు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉట్టి ఉత్సవం ,ఉట్టి కొట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలోని యువకులు ఎంతో ఉత్సాహంగా పోటీపడి ఉట్టిని కొట్టారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... లోక రక్షణ కోసం జన్మించిన శ్రీకృష్ణుని ఆశీస్సులు గుడిపల్లి మండల ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని కోరుకున్నారు. గ్రామస్తులందరూ కులమతాలకు అతీతంగా, కలిసికట్టుగా ఈ వేడుకలను విజయవంతం చేయడం అభినందనీయ మన్నారు.కార్యక్రమం అనంతరం భక్తులందరికీ సర్పంచ్ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# బీజేపీ మండల అధ్యక్షుడికి పరామర్శ

**చింతలపాలెం, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండల బీజేపీ అధ్యక్షుడు పత్తిపాటి విజయ్ ఇటీవల కాలి లిగ్మెంట్‌కు సంబంధించిన చికిత్స చేయించుకున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా విజయ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న చల్ల శ్రీలతరెడ్డి, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ లింగరాజు, మేళ్లచెరువు, మఠంపల్లి మండల అధ్యక్షులు వీరబాబు, శివ, స్థానిక బీజేపీ నాయకులు రమేష్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై రోజుకో నిర్ణయం తగదు...!

## - బంజారా ఉద్యోగుల సంఘం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):**

ఉద్యోగ,ఉపాధ్యాయులు, పెన్షన్ దారులకు అమలుపరుస్తున్న ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం(ఇ ఎన్ హెచ్ ఎస్ ) అమలు విషయం లో రోజుకో విధంగా నిర్ణయం తీసుకుంటూ ప్రభుత్వం జీవోలు విడుదల చేయడం తగదని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు కొత్త ఆరోగ్య పథకం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యాన్నిఅందించేందుకు ఉద్యోగుల వేతనం నుండి 1.5 శాతం కోత విధించి నాలుగు నెలలుగా వేతనం నుండి ఆరోగ్య పథకం కోసం డబ్బులు తీసుకుని ఇప్పుడు రోజుకో జీవో తీసుకువచ్చి మెరుగైన ఆరోగ్యంఅందించకపోగా కార్పొరేట్ స్థాయిలో ఉద్యోగఉపాధ్యాయులకు మెరుగైన వైద్యం అందిస్తున్న నిమ్స్ ఆసుపత్రిని అవుట్ పేషంట్ (ఓపీ ) సేవలు అందించవద్దని జీవో తీసుకురావడం హాస్యాస్పదంగా వున్నాదన్నారు. ఒకవైపు వేతనం నుంచి కోత విధిస్తూనే మరోవైపు ఉన్నత స్థాయి వైద్యం అందించే నీమ్స్ వంటి ఆసుపత్రిలో ఓపి సేవలందించవద్దని జీవో తీసుకురావడం వెనుక ఉన్న ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు.ఉద్యోగులు, పెన్షన్ దారులకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకువచ్చిన ఉద్యోగుల ట్రస్ట్ బోర్డ్ ఉద్యోగుల,పెన్షన్ దార్ల పాలిట శాపంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తాము డబ్బులు చెల్లించి ట్రస్ట్ బోర్డ్ లో చేరితే వెల్నెస్ సెంటర్లకు వెళ్లి అన్ని పరీక్షలు చేయించుకోని రోగ నిర్ధారణ అనంతరం కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాలని పేర్కొనడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ట్రస్ట్ బోర్డ్ ఉద్యోగులకు వైద్యం అందించేందుకు ఏర్పడిందా లేక వ్యాపారం చేసేందుకు ఏర్పడిందా అర్థం కావడం లేదని వాపోయారు. ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షన్ దారులకు నేరుగా కార్పొరేట్ ఆసుపత్రు లలో వైద్య పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ చేసి వైద్యం అందించేందుకు ట్రస్ట్ బోర్డు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ట్రస్ట్ బోర్డ్ ని రద్దుచేసి పాత మెడికల్ రియంబర్స్మెంట్ విధానాన్నికొనసాగించాలని డిమాండ్ చేశారు. ట్రస్ట్ బోర్డ్ రోజుకో నిర్ణయంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షన్దారులు తీవ్ర మానసిక ఆందోళనకు, ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ట్రస్ట్ బోర్డ్ తీరుపై, తీసుకుం టున్న నిర్ణయాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రస్ట్ బోర్డు నిర్ణయాలు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్దారులు ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావం వచ్చేలా ఉన్నాయని చెప్పారు. ట్రస్ట్ బోర్డ్ ఏకపక్ష నిర్ణయాలపై ప్రభుత్వ నిఘ ఉండాలని, ప్రభుత్వాన్ని అభాసపాలు చేయాలనే నిర్ణయాలని ప్రభుత్వం అంగీకరించవద్దని సూచించారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపీనాయక్, శ్రీను నాయక్,మక్లానాయక్, సైదా నాయక్,రమేష్ నాయక్, జామల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పెద్దలు,కాషాయపు మరకలు తొలగించుకోవాలి

- యాదాద్రి జిల్లాలో హాట్ టాపిక్ గా మారినగో మూత్రం పంచాయతీ - కాంగ్రెస్ పార్టీ సెక్యులరిజం వదిలి భయానక ఆర్ ఎస్ ఎస్ భావజాలం ఎప్పటి నుండి అవలంబిస్తుందని అడుగుతున్న సమాజం- కొడారి వెంకటేష్ సెక్యులర్ వాది

**భువనగిరి,సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నాలుగు రోజుల క్రితం జరిగిన,సంఘటన,సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ చరిత్ర కి మాయని మచ్చ.భాజాపా శ్రేణులు యువజన నాయకులు భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం చాలా విచారకరం.భారత ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసినప్పుడు, పౌరులు, ప్రజాస్వామ్య వాదులు, రాజకీయ పార్టీల నాయకులు నిరసనలు వ్యక్తం చేయడం ప్రతి పౌరునికి,పార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కు కానీ ప్రత్యక్షంగా దాడులు చేయడం,ఆస్తులు ధ్వంసం చేయడం సరికాదు. మన భారతీయ సంస్కృతికి అది విరుద్ధం. ప్రస్తుతం రాజకీయ పార్టీల నాయకుల్లో,కార్యకర్తల్లో సంయమనం లోపించింది. భారత దేశం లో ప్రజా స్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేయడం అవసరమే. కానీ భౌతిక దాడులు చేయడం,ఆస్తులకు నష్టం కల్గించడం చట్ట విరుద్ధం. భాజాపా యువజన విభాగం నాయకులు భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం ఫర్నీచర్ ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం. గతంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తెరాస కార్యాలయం పై దాడి చేసారు. అది కూడా ప్రజాస్వామ్య వ్యవస్థలో అభివృద్ధికి ఆటంకమే.ఇక పోతే అసలు విషయానికి వద్దాం...భాజాపా శ్రేణులు క్యాంపు కార్యాలయంపై దాడి చేసారని భువనగిరి ఎమ్మెల్యే,కార్యకర్తలతో కలిసి క్యాంపు కార్యాలయాన్ని గోమూత్రం తో శుద్ధి చేసారు.క్యాంపు కార్యాలయాన్ని గోమూత్రంతో శుద్ధి చేస్తే పూర్తిస్థాయిలో శుద్ధి అయినట్టుగా భావించ వచ్చా? అసలు గోమూ త్రంతో ఆవు ఉచ్చ తో శుద్ధి చేయడం ఏమిటి? గోమూత్రం ద్వారా శుద్ధి చేస్తే శుద్ధి అవుతుం దని శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయా? అపరిశుభ్రంగా ఉందంటే సబ్బు నీళ్లతో కడగాలి లేదా ఫినాయిల్ తో కడిగితే సరిపోతుంది.



అంతేగానీ ఇలా శాస్త్రీయత లేని దానితో శుద్ధి చేయడం సరికాదు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేది అతిపెద్ద సెక్యులర్ పార్టీ, అన్ని మతాలకు,అన్ని వర్గాలకు ఆశ్రయం కల్పించే కన్నతల్లి లాంటి పార్టీ. గోమూత్రంతో క్యాంపు కార్యాలయాన్ని శుద్ధి చేశారంటే, ఒక మతపరమైన సందేశాన్ని ప్రజల్లోకి పంపినట్టే కదా ! ఇది లౌకికవాదానికి విరుద్ధం కాదా ! ఒకసారి కాంగ్రెస్ పెద్దలు సమాలోచన చేయాలి.వివిధ రాజకీయ పార్టీల, బీజేపీ శ్రేణుల దాడులను ప్రజాస్వామ్య పద్ధతిలో,రాజ్యాంగ బద్ధంగా,చట్టపరంగా ఎదుర్కోవాలి. అందుకు పోలీస్ వ్యవస్థ ఉంది, న్యాయస్థానాలూ ఉన్నాయి.అప్రజాస్వామ్య చర్యలకు,అరాచకాలకు ఎవరు పాల్పడినా,ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలి. అంతేగానీ మతాచారం అనే ఉచ్చులో కాంగ్రెస్ పెద్దలు పడకూడదు. క్యాంపు కార్యాలయం వద్ద మరింతగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని, ప్రజలకు మరింత చేరువలో ఉంచాలని, అంతేగానీ కాషాయపు భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దకూ డదని సెక్యులర్ భావజాలం కలిగిన భువనగిరి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరుతున్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి

**చింతలపాలెం, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) :**

కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని చింతలపాలెం మండల కేంద్రంలో చిన్నారులు, బాలికలు కృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు. సంప్రదాయ దుస్తులు, ఆభరణాలతో ముస్తాబైన చిన్నారులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జర్నలిస్ట్ వీరం రెడ్డి సంజీవ్ రెడ్డి కుమారుడు వీరంరెడ్డి విహాన్ రెడ్డి కృష్ణుడి అవతారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. కృష్ణుడి వేషధారణలో ఎంతో ముద్దుగా కనిపించిన విహాన్ రెడ్డి అందరినీ ఆకట్టుకున్నాడు. చిన్నారుల కృష్ణుడు, గోపికల వేషధారణలతో మండల కేంద్రంలో సందడి నెలకొని, పండుగ వాతావరణం వెల్లివిరిసింది.



# సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే వేముల వీరేశం



**నల్గొండ జిల్లా ప్రతినిధి: నకిరేకల్, సెప్టెంబర్ 4: ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేడు నకిరేకల్ పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో, మినీ స్టేడియంలో నిర్వహించనున్న ప్రజా వికాస సభ ఏర్పాట్లను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల



వీరేశం శుక్రవారం పరిశీలించారు. సభా ప్రాంగణంలో కొనసాగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటనను విజయవంతం



చేసేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర సౌకర్యాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ, ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక, రాజకీయ సేవలో దూసుకెళ్తున్న యువ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి

**మాడుగులపల్లి, సెప్టెంబర్04,(ప్రజాజ్యోతి):**

నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి సామాజిక, రాజకీయ సేవలో దూసుకుపోతున్నాడు. శుక్రవారం ఆయన పుట్టినరోజు వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మాడుగులపల్లి, బొమ్మకల్, తోపుచర్ల తదితర గ్రామాల్లో అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పురుషోత్తం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గడ్డం పురుషోత్తంరెడ్డి కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండే సేవాభావం కలిగిన యువనాయకుడిగా గుర్తింపు పొందుతున్నారని అన్నారు. మండల ప్రజలకు తన వంతుగా అండగా నిలుస్తూ, ఎవరికి ఏ అవసరం వచ్చినా స్పందిస్తూ వారికి సహాయ సహకారాలు అందించడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. రాజకీయాలకు






అతీతంగా అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తూ, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న వ్యక్తి పురుషోత్తం రెడ్డి అని ప్రశంసించారు. యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాజిక సేవలో తనదైన ముద్ర వేస్తున్నారని వారు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మండల ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గడ్డం పురుషోత్తం రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, బొమ్మకల్ గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఇక్కట్లు తొలగించేందుకు

# ప్రత్యేక దారి మళ్లింపులు

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్






**నల్లగొండ,సెప్టెంబర్ 04, (ప్రజాజ్యోతి ప్రతినిధి):**
నకిరేకల్ పట్టణంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు సభా ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.శుక్రవారం పట్టణంలో సభ వేదిక పరిసర ప్రాంతాలను పరిశీలించారు.నల్గొండ, చిట్యాల, నార్కట్ పల్లి, కట్టంగూర్,శాలిగౌరారం, కేతేపల్లి ప్రాంతాల నుంచి సభకు హాజరయ్యే ప్రజలు తమ వాహనాలతో తిప్పర్తి సర్వీస్ రోడ్డు నుంచి దిగి, ఇందిరాగాంధీ సెంటర్ మీదుగా సభా ప్రాంగణమైన మినీ స్టేడియం గ్రౌండ్‌కు చేరుకోవాలని ఎస్పీ సూచించారు.సభకు హాజరయ్యే ప్రజలు తమ బైక్‌లు, ఆటోలు, డీసీఎంలు, కార్లు, బస్సులు తదితర వాహనాలను సభా ప్రాంగణం వద్దకు తీసుకురాకుండా, పోలీసు అధికారులు సూచించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలను నిలిపి, అక్కడి నుంచి సూచించిన మార్గాల ద్వారా సభా ప్రాంగణానికి చేరుకోవాలని కోరారు. సభా కార్యక్రమం సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని ఎస్పి అన్నారు.ప్రజల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ట్రాఫిక్ మళ్లింపులు, పోలీసుల సూచనలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.